ప్రజాశక్తి
శనివారం 27 ఏప్రిల్ 2024 8 పేజీలు

కర్నూలు

నంద్యాల

నామినేషన్లను పరిశీలిస్తున్న కర్నూలు పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి డాక్టర్ సృజన

ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి డి.గౌస్‌దేశాయి

315 ఆమోదం..88 తిరస్కరణ

- పూర్తయిన నామినేషన్ల పరిశీలన

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల పరిశీలన పూర్తయింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో శుక్రవారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియ చేపట్టారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 403 మంది నామినేషన్లు దాఖలు చేయగా వాటిలో 315 మంది నామినేషన్లను ఆమోదించారు. 88 మంది నామినేషన్లు వివిధ కారణాలతో తిరస్కరణకు గురయ్యాయి. కర్నూలు జిల్లాలో మొత్తం 191 మంది నామినేషన్ దాఖలు చేయగా వాటిలో 141 మంది నామినేషన్లు ఆమోదించారు. 50 మంది నామినేషన్లు తిరస్కరించారు. కర్నూలు పార్లమెంట్‌కు 27 మంది నామినేషన్ దాఖలు చేయగా 20 మంది నామినేషన్లు ఆమోదం పొందగా ఏడుగురి నామినేషన్లను తిరస్కరించారు. కర్నూలు జిల్లాలో అసెంబ్లీలకు సంబంధించి మొత్తం 164 మంది నామినేషన్ దాఖలు చేయగా 121 మంది నామినేషన్లను వార్త 3లో

సరిహద్దు చెక్ పోస్టుల్లో ప్రత్యేక నిఘా

- కర్నూలు ఎస్‌పి కృష్ణకాంత్ 3లో

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

- ఎన్నికల ఇంటిగ్రేటెడ్ వ్యయ పరిశీలకులు మణికందన్ 3లో

అభివృద్ధి నిరోధకులను ఇంటికి పంపండి

- సిపిఎం పాణ్యం అభ్యర్థి డి గౌస్ దేశాయి - ఉత్సాహంగా సాగుతున్న ప్రచారం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పాణ్యం నియోజకవర్గంలో ప్రజల విస్తృత ప్రయోజనాలను విస్మరించి కబ్జాలు, దౌర్జన్యాలు, ఆస్తులను పెంచుకోవడానికి ప్రయత్నించిన వారిని ఓడించాలని సిపిఎం పాణ్యం అభ్యర్థి గౌస్‌దేశాయ్ ప్రజలను కోరారు. కల్లూరు అర్బన్ కాలనీల అభివద్ధిని మరిచి కేవలం కబ్జాలు,దౌర్జన్యాల ద్వారా తమ ఆస్తులను పెంచుకుంటున్న వారిని ఇంటికి పంపండని ప్రజలకు సిపిఎం పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి డి.గౌస్‌దేశాయి కోరారు. శుక్రవారం నగరంలోని, 36వ వార్డులోని డ్రైవర్స్ కాలనీ, వాసవి నగర్, గోపి నగర్, రాధానగర్, గురుబ్రహ్మ నగర్ కాలనీలలో కాంగ్రెస్ సిపిఐ పార్టీలు బలపరిచిన సిపిఎం పార్టీ అభ్యర్థి డి. గౌస్ దేశాయి విస్తతంగా ప్రచారం నిర్వహించారు. సిపిఎం అభ్యర్థికి ప్రజలు పూలమాలలతో ఘన వార్త 3లో

శ్రీశైలం నియోజకవర్గంలో మూడో సారి వారి మధ్యే పోటీ నెలకొననుంది. బరిలో బుడ్డా రాజశేఖర్ రెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డి మూడో సారి తలపడనున్నారు. వారితో పాటు కాంగ్రెస్ కూడా పోటీలో ఉండనుంది. ఆత్మకూరు నియోజకవర్గం రద్దు అయిన తరువాత శ్రీశైలం నియోజకవర్గం ఏర్పాటైంది. ఆత్మకూరు నియోజకవర్గంలో మూడు సార్లు ఎమ్మెల్యేలుగా వెంగళరెడ్డి, ప్రతాప్‌రెడ్డి గెలుపొందారు...

మూడో సారి వారి మధ్యే

- శ్రీశైలం బరిలో బుడ్డా, శిల్పా - ఆత్మకూరు రద్దు తరువాత శ్రీశైలం నియోజకవర్గం ఏర్పాటు

- మూడు సార్లు ఎమ్మెల్యేలుగా వెంగళరెడ్డి, ప్రతాప్‌రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

నియోజకవర్గాల పునర్విభజనలో శ్రీశైలం నియోజకవర్గం కొత్తగా ఏర్పాటైంది. ఈ నియోజకవర్గంలోకి రద్దయిన ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆత్మకూరు, వెలుగోడు, శ్రీశైలం మండలాలు, నంద్యాల నియోజకవర్గం నుంచి ఆత్మకూరు, మహానంది మండలాలు కలిసాయి. తుది ఓటర్ల జాబితా ప్రకారం శ్రీశైలం నియోజకవర్గంలో మొత్తం 1,93,962 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 94,910 మంది పురుష ఓటర్లు, 99,009 మంంది మహిళా ఓటర్లు, 43 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో మూడో సారి వారి మధ్యే పోటీ నెలకొననుంది. బరిలో బుడ్డా రాజశేఖర్ రెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డి మూడో సారి తలపడనున్నారు. వారితో పాటు కాంగ్రెస్ కూడా పోటీలో ఉండనుంది. 2019 ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేసిన బుడ్డా రాజశేఖర్‌రెడ్డిపై వైసిపి అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి 38,698 ఓట్ల మెజార్టీతో గెలుపొంది తొలి సారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అంతకు ముందు ఆయన టిడిపి ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా పని చేశారు. తరువాత టిడిపికి రాజీనామా చేసి వైసిపిలో చేరారు. 2014 ఎన్నికల్లో టిడిపి తరపున శిల్పా చక్రపాణిరెడ్డి పోటీ చేయగా ఆయనపై వైసిపి తరపున పోటీ చేసిన బుడ్డా రాజశేఖర్‌రెడ్డి 4,861 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. పునర్విభజన తరువాత తొలి సారి జరిగిన 2009 ఎన్నికల్లో ఆత్మకూరు సిట్టింగ్ ఎమ్మెల్యే ఏరాసు ప్రతాప్‌రెడ్డి మూడో సారి గెలిచారు. ప్రతాప్‌రెడ్డి కర్నూలు జిల్లాలో సీనియర్ నాయకుడు, ప్రముఖ న్యాయవాది అయ్యపురెడ్డి కుమారుడు. అయ్యపురెడ్డి నాలుగు సార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. ఒక సారి ఏకగ్రీవంగా కూడా నెగ్గారు. 1984లో లోక్‌సభ ఎన్నికల్లో కర్నూలు నుంచి పోటీ చేసిన కోట్ల విజయభాస్కర్‌రెడ్డిని అయ్యపురెడ్డి ఓడించారు. కొంత కాలం ప్రతిపక్ష నాయకుడిగా కూడా ఉన్న ఈయన కాంగ్రెస్‌లోకి మారి అంజయ్య ప్రభుత్వంలో మంత్రిగా కూడా పని చేశారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 1983 నుంచి 2009 వరకూ రెండు కుటుంబాల వారే ప్రాతినిధ్యం వహించారు. బుడ్డా వెంగళరెడ్డి 1983, 1985, 1989లో గెలిస్తే, ఆయన కుమారుడు సీతారామిరెడ్డి 1999లో గెలిచారు. బుడ్డా వెంగళరెడ్డిని 1999కి ముందు నక్సల్స్ హతమార్చారు. ఏరాసు ప్రతాప్‌రెడ్డి 1994, 2004, 2009లో గెలుపొందారు. 1978లో గెలిచిన ఎ.వెంగళరెడ్డి కొంతకాలం మంత్రిగా పనిచేశారు.

గెలుపొందిన అభ్యర్థుల వివరాలిలా...

ఎన్నిక	గెలిచిన అభ్యర్థి	ప్రత్యర్థి	మెజార్టీ
2019	శిల్పా చక్రపాణిరెడ్డి(వైసిపి)	బుడ్డా రాజశేఖర్‌రెడ్డి(టిడిపి)	38,698
2014	బుడ్డా రాజశేఖర్‌రెడ్డి(వైసిపి)	శిల్పా చక్రపాణిరెడ్డి(టిడిపి)	4,861
2009	ఏరాసు ప్రతాప్‌రెడ్డి(కాంగ్రెస్)	బుడ్డా రాజశేఖర్‌రెడ్డి(టిడిపి)	4,307
	ఆత్మకూరు నియోజకవర్గంలో....		
2004	ఏరాసు ప్రతాప్‌రెడ్డి(కాంగ్రెస్)	బి శైలజ(టిడిపి)	16,230
1999	బుడ్డా సీతారామిరెడ్డి(టిడిపి)	ఏరాసు ప్రతాప్‌రెడ్డి(కాంగ్రెస్)	19,038
1994	ఏరాసు ప్రతాప్‌రెడ్డి(కాంగ్రెస్)	బుడ్డా వెంగళరెడ్డి(టిడిపి)	6,029
1989	బుడ్డా వెంగళరెడ్డి(కాంగ్రెస్)	శివరామిరెడ్డి(టిడిపి)	25,021
1985	బుడ్డా వెంగళరెడ్డి(కాంగ్రెస్)	జి.నాగలక్ష్మీరెడ్డి(కాంగ్రెస్)	7,135
1983	బుడ్డా వెంగళరెడ్డి(టిడిపి)	బిజె.రెడ్డి(కాంగ్రెస్)	15,772
1978	ఎ.వెంగళరెడ్డి(కాం.ఐ)	టి.రంగసాయి(జనతా)	22,562

జగన్‌రెడ్డి అరాచక పాలన అంతం

రామ్‌చంద్రయ్యను గెలిపించాలని ప్రచారం చేస్తున్న రామాంజనేయులు

ఇండియా వేదిక విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-మద్దికేర

పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి బి.రామచంద్రయ్య కర్నూలు ఎంపీ అభ్యర్థి రాంపూర్ యాదవ్‌లను గెలిపించాలంటూ ఇండియా కూటమి నాయకులు విస్తృత ప్రచారం చేపట్టారు. మండల కేంద్రమైన మద్దికేర మెయిన్ బజారులో శుక్రవారం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న వ్యతిరేక విధానాలు ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రామాంజనేయులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అవినీతి అక్రమాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ శాఖలను ప్రైవేటీకరణ చేస్తూ బిజెపి ప్రభుత్వం దేశాన్ని సర్వనాశనం చేసిందన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను దళారులకు అమ్ముడుపోయిన బిజెపి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దెదించాలని కోరారు. దేశం అన్న విధాల అభివృద్ధి చెందాలంటే ఇండియా కూటమి అధికారంలోకి రావాలన్నారు. ఇండియా కూటమి, తరపున పోటీ చేస్తున్న నియోజకవర్గ అభ్యర్థి రామచంద్రయ్యను కర్నూలు ఎంపి అభ్యర్థి రాం పుల్లయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

ఎన్నికల కోడ్ పక్కాగా అమలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు ఉల్లంఘించిన 32 మంది వాలంటీర్లను తొలగించామన్నారు. ముగ్గురు ఉద్యోగులను కూడా సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన తొమ్మిది మంది రేషన్ డీలర్లతోపాటు ఇతరుల పైన చర్యలు తీసుకున్నామన్నారు.

సిపిఐ అభ్యర్థిని గెలిపించండి

ప్రజాశక్తి-పత్తికొండ

ఇండియా వేదిక బలపరుస్తున్న సిపిఐ అసెంబ్లీ అభ్యర్థి పి. రామచంద్రయ్యను గెలిపించాలని సిపిఐ మండల కార్యదర్శి డి.రాజాసాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు ఓటర్లను కోరారు. శుక్రవారం పట్టణంలోని హోసూర్ రోడ్డు, కొత్త బస్టాండ్ సర్కిల్‌లో వివిధ వర్తక, వాణిజ్య వ్యాపారస్తులను కలుసుకొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు, కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి ఎంకె. సుంకన్న, నాయకులు బాలు, తిమ్మయ్య, విశ్వరూప్, అంజి పాల్గొన్నారు.

బిసివై పార్టీలో చేరుతున్న యువకులు

బిసివైలోకి యువత చేరిక

ప్రజాశక్తి-పత్తికొండ

భారత చైతన్య యువజన పార్టీ సిద్ధాంతాలు నచ్చి యువత పార్టీలోకి చేరినట్లు పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి మిద్దె వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం పత్తికొండ బిసివై పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ అభ్యర్థి మిద్దె వెంకటేశ్వర్లు పత్తికొండ పట్టణానికి చెందిన నరేష్ విజయ్ సునీల్ వీరేష్ తోపాటు 50 మంది యువతకు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. పార్టీ విధానాలు ఉపాధి కల్పన, మరిన్ని సంక్షేమ పథకాలు ఆకర్షితులై వచ్చినట్లు తెలిపారు. బిసివై గెలుపుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

టిడిపి జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

వైఎస్.జగన్ అవినీతిపై చార్జిషీట్‌ను విడుదల చేస్తున్న తిక్కారెడ్డి

రాష్ట్రంలో వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జరిగిన అవినీతి, అరాచకాలు, ఇసుక, మైనింగ్, మద్యం, గంజాయి, మాఫీయాల అక్రమాలు, హత్యలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాలు అంతం చేయడానికి ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాల అధ్వర్యంలో యుద్ధం చేస్తున్నామని టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్క రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా టిడిపి కార్యాలయంలో పాలకుర్తి తిక్కారెడ్డి, జనసేన పార్టీ అధ్యక్షులు సి.నురేష్ రాష్ట్ర టిడిపి ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్, పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్ ఛార్జిషీటును విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌రెడ్డి అరాచక పాలన అంతం, ఎన్‌డిఎ పక్షాలు పంతం పూనాయి అన్నారు. గత ఎన్నికలకు ముందు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మభ్యపెట్టి అన్ని రంగాలను నిర్వీర్యం చేసి, మూడు రాజధానలంటూ ఉత్తర కుమారునిలా ప్రగల్భాలు పలికి కొత్త నాటకానికి తెరతీశారన్నారు. అమరావతిని నాశనం చేసి రాష్ట్ర ప్రజలు రాజదాని పేరు చెప్పుకోకుండా చేసిన ఘనుడు జగన్ అన్నారు. కర్నూలుకు హైకోర్టు అనీ కనీసం బెంచ్ కూడా ఏర్పాటు చేయలేదన్నారు. మరోసారి జగన్‌రెడ్డికి అవకాశమిస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే లేకుండా చేస్తారన్నారు. అందుకే ప్రజలను చైతన్య పరిచేందుకు వారి అరాచక, అవినీతి పాలనపై చార్జీసీటు విడుదల చేస్తున్నామని పేర్కొన్నారు.

ఓటుపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఓటుపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అదికారులు

కేంద్ర ఎన్నికల కమిషన్, జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన 137-కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కర్నూలు నగర పాలక కమిషనర్ ఎ.భార్గవ్ తేజ అదేశాల మేరకు, శుక్రవారం కర్నూలు జొహరాపురం చుట్టుపక్కల ప్రాంతంలో స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజలను ఓటు హక్కు వినియోగం పట్ల జాగృతపరుస్తూ ఈ ర్యాలీ, 248 నుండి 258 వరకు నంబర్లు గల పోలింగ్ కేంద్రాల పరిధిలోని ప్రాంతాల్లో, జొహరాపురం కిమ్స్ హాస్పిటల్ నుండి ప్రారంభమై, ఎబిఎన్ చర్చి, ఓల్డ్ బస్టాండ్ రోడ్డు, వేంకటేశ్వర దేవస్థానం మీదుగా చివరకు జోహారాపురం ఆటో స్టాండ్ వద్ద ముగించారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని, ముఖ్యంగా మహిళలు, యువత తప్పకుండా మే 13 న జరుగబోయే ఎన్నికలో పార్లమెంటుకు , అసెంబ్లీకు తమ యొక్క ఓటును వినియోగించుకోవాలని, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సోషల్ డెవలప్మెంట్ స్పెషలిస్ట్ డాక్టర్ పెంచలయ్య , ఎలక్షన్ డిటి ధనుంజయ , సిఒ సుధాకర్, సంబంధిత బిఎల్ఓలు, ఆర్‌పిలు, పొదుపు మహిళా గ్రూపు సభ్యులు, స్వీప్ కార్యకర్తలు, కళాజాతా సిబ్బంది పాల్గొన్నారు.

హత్యారాజకీయాలు శ్యాంబాబునైజం:శ్రీదేవి

ప్రజాశక్తి-పత్తికొండ

జూటూరు ఇంటింటి ప్రచారంలో కంగాటి శ్రీదేవి

గ్రామాలలో గొడ వలు సృష్టించి, హత్య రాజకీయాలు చేయడం కెఇ. శ్యాంబాబు నైజమని పత్తికొండ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే శ్రీదేవి ఘాటు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం పత్తికొండ మండలం జూటూరు గ్రామంలో మాజీ సర్పంచి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవి ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఇంటింటికి కొళాయి, పింఛన్ సిసిరోడ్లు డ్రెయినేజీలను ఏర్పాటు చేశామని తెలిపారు. మాజీ డిప్యూటీ సిఎం కెఇ.కష్ణమూర్తి, కెఇ.కుటుంబం 20 ఏళ్లుగా పత్తికొండను అన్ని విధాలుగా సర్వనాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ ఎమ్మెల్యే అభివృద్ధి చేస్తూ ఉంటే నాపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వైసిపి మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ మే13న కర్నూలు ఎంపి బివై.రామయ్యకు ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీదేవికి ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని కోరారు. వైస్ఎంపిపి బలరాము, రంగమ్మ వైసిపి నాయకులు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి మండల కన్వీనర్ కారం నాగరాజ్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో వైసిపి

ప్రజాశక్తి- క్రిష్ణగిరి

మన్నెకుంటలో ప్రచారం చేస్తున్న జడ్‌పిటిసి, ఎంపిపి

ప్రజలకు వైసిపి ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలను కనివిని ఎరుగని రీతిలో కులం మతం ప్రాంతం పార్టీ అనే తేడాలు లేకుండా ఇంటింటికి అందించే ప్రభుత్వాన్ని మరోసారి ఎన్నుకోవాలని క్రిష్ణగిరి మండలం ఎంపిపి కంగాటి వెంకట్రాంరెడ్డి, జడ్‌పిటిసి కెఇ సుభాషిని, క్రిష్ణగిరి మండలం కన్వీనర్ ఆర్‌బి వెంకట రాముడులు ప్రజలను కోరారు. శుక్రవారం మండల పరిధిలోని మన్నెగుంట, ఎస్‌హెచ్ ఎర్రగుడి గ్రామాల్లో వారు ఎన్నికల ప్రచార కార్య క్రమాన్ని నిర్వహించారు.నాయకులకు వైసిపి నాయకులు, గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. వారు ఇంటింటికి తిరిగి ప్రజలకు అభివద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఎస్‌హెచ్ ఎర్రగుడినాయకులు వై రాజశేఖర్ రెడ్డి, పి.ఉమర్ బాష సర్పంచు గిరిబాబు , నారాయణరెడ్డి, మూడిండ్ల మాదన్న , ట్రాక్టర్ మద్ది, మన్నెగుంట వైసిపి నాయకులు డి.సుదర్శనం, కె.రామలింగమయ్య, కె. మల్లికార్జున జెసిపి రాముడు. కె.ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు

ఇంతియాజ్‌కు బ్రాహ్మణ కార్పొరేషన్ మద్దతు

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి. ఇంతియాజ్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని దేవాదాయ, ధర్మాదాయ శాఖ ప్రభుత్వ సలహాదారు జ్వాలపురం శ్రీకాంత్, బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కామేశ్వర రావు, బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మంగళం పల్లి అంజిబాబు తెలిపారు. శుక్రవారం వైసిపి నగర ఎన్నికల కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అగ్ర కులాలలో ఉన్న పేదలను వైసిపి ప్రభుత్వం గుర్తించిందని, ముఖ్య మంత్రి జగన్ మోహనరెడ్డిబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, పేద బ్రాహ్మణుల అభివృద్ధికి సహకరించారని అన్నారు. టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు ఒక్క డైరెక్టర్ పదవి కూడా ఇవ్వలేదని విమర్శించారు. అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. జిల్లాలో అందరూ వైసిపి అభ్యర్థులు విజయం సాధించేలా కృషి చేస్తామని అన్నారు. ఇంతియాజ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో పేద బ్రాహ్మణులకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి డైరెక్టర్ పదవులిచ్చి గౌరవించరన్నారు. వారి సంపూర్ణ మద్దత్తు లభించడంమంచి శుభపరిణామం అన్నారు. అన్ని వర్గాల ప్రజల మద్దతుతో జగన్మోహనరెడ్డి నాయకత్వంలో 175 అసెంబ్లీ సాధించి తీరుతా మన్నారు. కర్నూలు జిల్లాలో రూ.2.75 కోట్లు నిధులతో దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశామన్నారు. జిల్లా అధ్యక్షుడు నాగులవరం రాజశేఖర రావు, అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు సాయి, 51 వార్డు ఇంచార్జ్ కష్ణకాంత్ శర్మ, మేఘన సుబ్రమణ్య ప్రసాదు, రంగనాథ్ శర్మ తదితర బ్రహ్మణ పెద్దలు పాల్గొన్నారు.

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం

కర్నూలు టిడిపి అభ్యర్థి టిజి. భరత్

10వ వార్డులో టీజీ భరత్ భరోసా యాత్ర

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టిజి. భరత్ అన్నారు. నగరంలోని 10వ వార్డు ఖడక్‌పుర, చాకలిగేరి ప్రాంతాల్లో ఆయన టిజి. భరత్ భరోసా యాత్ర చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి మహిళలు, పెద్దలు, యువతను కలిసి రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపిని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కర్నూలులో నిస్వార్థంగా ప్రజా సేవ చేసేందుకు రాజకీయాల్లో ఉన్న తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ముస్లింల నాలుగు శాతం రిజర్వేషన్లు తీసేస్తారని వస్తున్న పుకార్లను నమ్మొద్దని కోరారు. ఎన్నికల్లో గెలవలేమని తెలుసుకున్న వైసిపి నేతలు ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తూ లబ్ధి పొందాలని చూస్తున్నారని అన్నారు. ముస్లింలకు అండగా ఉండి. సంక్షేమం, అభివృద్ధి అందించేది తెలుగుదేశం ప్రభుత్వమేనని అన్నారు. రంజాన్ తోఫా, దుల్హాన్ లాంటి మంచి సంక్షేమ పథకాలు ముస్లింలకు అందించి టిడిపి మంచి చేసిందని గుర్తు చేశారు. కర్నూలు అభివృద్ధి కోసం ఆరు గ్యారెంటీలతో ముందుకు వచ్చిన తనను ఆశీర్వదించాలని కోరారు. జనసేన, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సరిహద్దు చెక్ పోస్టుల్లో ప్రత్యేక నిఘా : ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ రాష్ట్ర సరిహద్దు కర్నూలు జిల్లా, గూడురు పోలీసుస్టేషన్ పరిధిలో ఉన్న సుంకేసుల డ్యామ్ చెక్ పోస్టును కర్నూలు జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. కమర్షియల్ ట్యాక్స్ అధికారులకు, సెబ్ పోలీసులు, లోకల్ పోలీసులకు జిల్లా ఎస్‌పి పలు సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఆంధ్ర, తెలంగాణ బార్డర్ చెక్ పోస్టుల్లో ఓటర్లను ప్రభావితం చేసేనగదు, మద్యం అక్రమ రవాణా జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీ చేయాలి. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా అక్రమంగా తరలించే నగదు, మద్యం, ఇతర కానుకల రవాణాలను అరికట్టాలన్నారు. సరైన ఆధారాలు లేకుండా రూ.50 వేలకు మించి నగదు లభ్యమైతే సీజ్‌చేసి సంబంధిత అధికారులకు అప్పగించాలని సూచించారు. చెక్ పోస్టుల్లో పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వేసవి కాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున విధులు నిర్వహించే సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పి తెలిపారు. జిల్లా ఎస్‌పితో స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస రెడ్డి, సెబ్ సిఐ మల్లిక, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ శ్యామల, గూడూరు ఎస్ఐ హనుమంతయ్య ఉన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కర్నూలు జిల్లా ఎస్‌పి జి.కృష్ణ కాంత్ కర్నూలు తాలుకా పోలీసుస్టేషన్ పరిధిలోని ఆర్. కొంతలపాడు, తొలిశాపురం సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. అక్కడ భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యల గురించి జిల్లా ఎస్‌పి ఆరా తీశారు. మే 13న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు. స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస రెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న ఎస్పీ కృష్ణకాంత్

పోలింగ్‌కు సిద్ధంగా ఉండాలి

- స్ట్రాంగ్ రూమ్‌ను పోలీసులు, అబ్జర్వర్ తనిఖీ

ప్రజాశక్తి - ఆదోని

పొరపాట్లకు తావివ్వకుండా పోలింగ్‌ను దిగ్విజయంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సంసిద్ధంగా ఉండాలని ఎన్నికల పోలింగ్ పరిశీలకులు ఉమేష్ కుమార్ తెలిపారు. ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఎన్నికల పోలింగ్ పరిశీలకులు ఉమేష్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మతో ఎన్నికల సిబ్బంది, పోలీసు భద్రత అంశాలపై చర్చించారు. ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో వివాదాలకు తావివ్వకుండా, శాంతిభద్రతల పరిరక్షణకు విఘాతం కలుగకుండా పోలీసు సిబ్బంది విధులు నిర్వహించాలని తెలిపారు. డీఎస్పీ శివ నారాయణ స్వామి, ట్రైనీ డీఎస్పీ ధీరజ్, మున్సిపల్ కమిషనర్ రామచంద్రరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సూచనలు చేస్తున్న అబ్జర్వర్

ఇంటికి పంపండి

మొదటి పేజీ తరువాయి...

స్వాగతం పలికారు. డ్రైవర్స్ కాలనీలో మంచినీరు సరిగా రావడంలేదని, స్థలాలు కబ్జాకు గురయ్యాయని, వాసవినగర్, గోపి నగర్, గురుబ్రహ్మ నగర్ కాలనీలలో నాలుగు రోజులకు ఒకసారి మంచినీరు వదులుతున్నారని, మురుగు కాలువలు రోజుల తరబడి శుభ్రం చేయకపోవడం వల్ల దోమలతో ఇబ్బంది పడుతున్నామని, పార్కులు కబ్జాలకు గురయ్యాయని వారు సిపిఎం అభ్యర్థి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2004లో కర్నూలు ఎమ్మెల్యేగా గఫూర్ గెలిచినప్పుడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ తో పాటు కల్లూరు అర్బన్ కాలనీలలో 8 ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించారని, ఇప్పుడున్న పాలకులు ఒక ట్యాంకు కూడా నిర్మించలేదని విమర్శించారు. తనను గెలిపిస్తే పెరిగిన జనాభా నీటి అవసరాలకు అనుగుణంగా కొత్త సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, ఓవర్ హెడ్ ట్యాంక్ లు నిర్మించి, కొత్త పైప్ లైన్ లు వేయించి ప్రజలకు రోజు మంచినీరు ఇస్తానని హామీ ఇచ్చారు. మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ భూకబ్జాదారులను ఎదుర్కొని ప్రజల ఆస్తులను కాపాడడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజానాట్యమండలి కళాకారులు, డప్పు కళాకారుల విన్యాసాలతో ప్రచారం విస్తృతంగా సాగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ, నగర కార్యదర్శి రాముడు, పార్టీ మాజీ కార్పొరేటర్ సి చలపతి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సి.గురుశేఖర్, ఆనంద్‌బాబు, కె.అరుణ, సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసరావు. మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు, రియాజ్, ఓల్డ్ సిటీ పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యుల ఎస్.ఎండి.షరీఫ్, న్యూసిటీ పార్టీ నాయకులు కె. ప్రభాకర్, శేషాద్రి, భాస్కర్, మహిళా సంఘం ఓల్డ్ సిటీ నాయకులు రషీద, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఖాజా, మాబుసా, మూస, రజక వృత్తిదారుల సంఘం ఓల్డ్ సిటీ అధ్యక్షురాలు జయమ్మ, న్యూ సిటీ అధ్యక్షులు రాముడు, నాయకులు ఎల్లయ్య, వీరేష్, ఆటో యూనియన్ నాయకులు హుస్సేన్, వలి, కరుణ, సిఐటియు హమాలి యూనియన్ నాయకులు మోహన్, ఆంజనేయులు, చిన్న వ్యాపారస్తుల సంఘం నాయకులు ప్రసాద్, హుస్సేన్, వలి, మండి బజార్ హమాలి యూనియన్ నాయకులు, సిపిఐ నాయకులు, స్థానిక వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పార్థసారథి నగర్ లో ఇంటింటి ప్రచారం

నగరంలోని 21వ వార్డులోని పార్థసారథినగర్‌లో పాణ్యం నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి గౌస్‌దేశాయికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. సిపిఎం పార్టీనగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.నరసింహులు హమాలీ యూనియన్ కార్యదర్శి చెన్నయ్య పాల్గొని మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గ అభివృద్ధికి సిపిఎం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కాలనీలో ఉన్న సమస్యల పరిష్కారానికి సిపిఎం కృషి చేస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో సిపిఎం పాణ్యం అభ్యర్థి గౌస్ దేశాయ్ ను గెలిపించాలని కోరారు. సిపిఎం నాయకులు ఎస్. అజ్మత్ , మధు, లక్ష్మన్న, శేషన్న, బాషా, మద్దిలేటి పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అన్ని కమిటీలు సమర్థవంతంగా పనిచేసి ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఎన్నికల ఇంటిగ్రేటెడ్ వ్యయ పరిశీలకులు ఎస్.మణికందన్ టికారాంమీనా అధికారులను ఆదేశించారు. నంద్యాల కలెక్టరేట్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఎన్నికలవ్యయ పరిశీలకుల పరిశీలించారు. నంద్యాల పార్లమెంట్, ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్లలో నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చాక జిల్లాలో అధికారులు సీజ్ చేసిన నగదు వివరాలతో పాటుగా అభ్యర్థుల ఖర్చులపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ఉల్లంఘనలు, తీసుకున్న చర్యలు, మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ గుర్తించిన ఉల్లంఘనలు, తీసుకున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రచురితమవుతున్న పత్రికలు, వాటి ద్వారావస్తున్న వార్తలు, జిల్లాలో ప్రసారం అవుతున్న లోకల్, శాటిలైట్ చానల్స్ వివరాలు, వాటిపై ఏర్పాటు చేసిన నిఘా, తదితర అంశాలను జిల్లా పౌర సంబంధాల అధికారి మల్లిఖార్జునయ్యను అడిగి తెలుసుకున్నారు.

ఘనంగా శ్రీసుశమీంద్రతీర్థుల ఆరాధన

- టిటిడి పట్టు వస్త్రాల ఊరేగింపు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్ర స్వామి మఠం పూర్వపు పీఠాధిపతులు శ్రీసుశమీంద్ర తీర్థుల తీర్థుల ఆరాధనను పీఠాధిపతులు శ్రీసుబుధేంద్ర తీర్థులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం శ్రీసుశమీంద్రతీర్థుల ఆరాధన సందర్భంగా ఆయన బృందావనాన్ని నిర్మాల్యం చేసి తులసి అర్చన, పంచామృతాభిషేకం వంటి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం బృందావనాన్ని వెండి కవచాలతో, పుష్పహారాలతో అందంగా అలంకరించారు. పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థులు ఆయన బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు ఇచ్చారు. శ్రీసుశమీంద్రతీర్థుల ఆరాధన సందర్భంగా టిటిడి డిప్యూటీ ఇఒ లోక్ నాథ్ తెచ్చిన పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకొచ్చి ఆయన బృందావనానికి సమర్పించారు. అనంతరం శ్రీసుశమీంద్రతీర్థుల తీర్థుల చిత్రపటాన్ని స్వర్ణరథంపై ఉంచి పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థులు పుష్పాభిషేకంతో మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీమఠం ప్రాకారంలో వైభవంగా ఊరేగించారు.

పూజలు చేస్తున్న పీఠాధిపతులు

315 ఆమోదం.. 88 తిరస్కరణ

మొదటి పేజీ తరువాయి...

ఆమోదించారు. 43 మంది నామినేషన్లు తిరస్కరించారు. కర్నూలు అసెంబ్లీకి 40 నామినేషన్లు రాగా 27 ఆమోదించగా 13 తిరస్కరించారు. పాణ్యం అసెంబ్లీకి 24 నామినేషన్లు రాగా 15 నామినేషన్లు ఆమోదించారు. 9 నామినేషన్లు తిరస్కరించారు. కోడుమూరు అసెంబ్లీకి 21 నామినేషన్లు రాగా 16 నామినేషన్లు ఆమోదించారు. ఐదు నామినేషన్లను తిరస్కరించారు. ఆదోని అసెంబ్లీకి 23 నామినేషన్లు రాగా 19 నామినేషన్లు ఆమోదించారు. నాలుగు నామినేషన్లు తిరస్కరించారు. ఆలూరు అసెంబ్లీకి 15 మంది నామినేషన్ వేయగా 13 మంది నామినేషన్లు ఆమోదించారు. ఇద్దరి నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. మంత్రాలయం అసెంబ్లీకి 12 నామినేషన్లు రాగా 10 ఆమోదం పొందాయి. రెండు నామినేషన్లు తిరస్కరించారు. ఎమ్మిగనూరు అసెంబ్లీకి 15 నామినేషన్లు రాగా 10 ఆమోదం పొందాయి. ఐదు నామినేషన్లు తిరస్కరించారు. పత్తికొండ అసెంబ్లీకి 14 నామినేషన్లు రాగా 11 ఆమోదం పొందాయి. మూడు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి.

నంద్యాల జిల్లాకు సంబంధించి మొత్తం 212 నామినేషన్లు రాగా 174 నామినేషన్లను ఆమోదించారు. 38 నామినేషన్లను తిరస్కరించారు. నంద్యాల పార్లమెంట్‌కు 40 నామినేషన్లు రాగా 35 నామినేషన్లు ఆమోదం పొందాయి. 5 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. మొత్తం అసెంబ్లీలకు 172 నామినేషన్లు రాగా 139 మంది నామినేషన్లు ఆమోదం పొందాయి. 33 మంది నామినేషన్లను తిరస్కరించారు. నంద్యాల అసెంబ్లీకి 41 నామినేషన్లు రాగా 31 ఆమోదం పొందాయి. 10 తిరస్కరణకు గురయ్యాయి. ఆళ్లగడ్డ అసెంబ్లీకి 21 నామినేషన్లు రాగా 19 ఆమోదించారు. రెండు తిరస్కరించారు. బనగానపల్లె అసెంబ్లీకి 33 నామినేషన్లు రాగా 28 ఆమోదం పొందాయి. ఐదు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. డోన్ అసెంబ్లీకి 23 నామినేషన్లు రాగా 21 ఆమోదించారు. రెండు నామినేషన్లు తిరస్కరించారు. నందికొట్కూరు అసెంబ్లీకి 30 నామినేషన్లు రాగా 21 ఆమోదం పొందాయి. తొమ్మిది తిరస్కరణకు గురయ్యాయి. శ్రీశైలం అసెంబ్లీకి 24 మంది నామినేషన్ దాఖలు చేయగా 19 మంది నామినేషన్లను ఆమోదించారు. ఐదుగురి నామినేషన్లు తిరస్కరించారు.

నామినేషన్ల పరిశీలనలో గందరగోళం...

డోన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నామినేషన్ పరిశీలనలో గందరగోళం నెలకొంది. ఆస్తులు, అప్పుల వివరాలు సరిగ్గా లేకపోవడంతో బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి పక్కన పెట్టారు. సాయంత్రంలోపు వివరాలు పూర్తిగా పేర్కొనాలని సమయం ఇచ్చారు. బుగ్గన తరపున న్యాయవాదులు ఆ వివరాలను సరి చేయడంతో బుగ్గన నామినేషన్‌ను ఆమోదిస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి ధ్రువీకరించారు. శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టిడిపి తరపున పోటీ చేస్తున్న బుడ్డా రాజశేఖర్ రెడ్డి నామినేషన్‌లో నోటరీ సంతకం చేసిన తేదీ వేయలేదని, ఒక వాహన నంబర్ పేర్కొనలేదని వైసిపి తరపున నామినేషన్ల పరిశీలనకు హాజరైన కార్తీక్ రెడ్డి అభ్యంతరం తెలిపారు. అవి అవసరం లేదని బుడ్డా తరపున న్యాయవాదులు వివరణ ఇవ్వడంతో ఆయన నామినేషన్‌ను ఆమోదిస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి వెల్లడించారు.

మహారాజశ్రీ ఆళ్లగడ్డ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No.282/2018

గాజుల అరుణ దేవి,
W/o. లేట్ గాజుల రామమూర్తి స్వామి,
వయస్సు 40 సం॥, హిందూ,
వ్యవసాయం, H.No.8-2-39,
కోవెలకుంట్ల రోడ్డు, ఆళ్లగడ్డ గ్రామం మరియు మండలం,
కర్నూలు జిల్లా (నంద్యాల జిల్లా). ... వాది

V/S

దొంక చిన్న ఓబులేసు,
S/o. ఓబన్న, వ్యాపారం,
పెద్ద బోధనం గ్రామం చాగలమర్రి మండలం,
కర్నూలు జిల్లా (నంద్యాల జిల్లా) ... ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

వాది, ప్రతివాది అయిన నీపై బాకీ వసూలు కోరి దావా దాఖలు చేసి వున్నందున సదరు దావాలో నీ యొక్క హాజరు నిమిత్తం 02-05-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయంగా కాని మీ వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు తెలుసుకోవలెను. లేని యెడల నీకు పరోక్షంగా దావా తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 02-05-2024

బి. నీలకంఠేశ్వరం,
కె. వెంకటేశ్వర్లు,
వాదిపరం అడ్వకేట్స్,
ఆళ్లగడ్డ.

ఇంటింటి ప్రచారంలో శిల్పా రవి కి హారతులు పడుతున్న మహిళలు

టిడిపి, బిజెపి,జనసేన కూటమిని ఓడిద్దాం

- ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎన్నికల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపితో పొత్తు పెట్టుకుని కుట్రలు, కుతంత్రాలు మోసాలు చేసే ప్రతిపక్ష పార్టీల పొత్తులను ఎత్తులను చిత్తుచిత్తు చేద్దామని, మరోసారి రాష్ట్రంలోను, నంద్యాలలో వైసిపిని గెలిపిద్దామని వైసిపి నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని 39 వ వార్డులో వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ వెంకటలక్ష్మి, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ(పండు) ఆధ్వర్యంలో రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం ప్రజలకు చేసిన సంక్షేమం, అభివృద్ధి, నంద్యాలలో చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచార కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఎన్నికల్లో మరోసారి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, డాక్టర్ రవి కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పామ్ షావలి,ఎస్ఎండి రఫీ, నంద్యాల మూడవ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ జెసిఎస్ కన్వీనర్ డాల్మిల్ అమీర్, వార్డు వైసిపి నాయకులు జి కుమార్ హరినాథ్ బాబు ఆసిఫ్ దాదా కలందర్, పైరోజ్, సౌదీ బాష, నూర్ ,ఎగ్బాల్ ,యూసుఫ్, వెంకట్ నారాయణ, సుబ్రమణ్యం, చాంద్ బాషా, హుస్సేన్ షా, కాజు, కలీల్, మోయిన్, అభిమానులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమం

- జడ్పి మాజీ వైస్ ఛైర్మన్ పుష్పవతి

ప్రజాశక్తి - నందవరం

టిడిపి ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇల్లు సంక్షేమం, అభివృద్ధితో కళకళలాడుతుందని జడ్పి మాజీ వైస్ ఛైర్మన్ పుష్పవతి, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు నాగరాజు తెలిపారు. శుక్రవారం నందవరం, పూలచింత, మాచాపురం గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి టిడిపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ల రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిస్తే, జగన్ ముఖ్యమంత్రి అయ్యాక అభివృద్ధిలో వెనుకబడిందని విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువకులు నోటిఫికేషన్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. అధిక ధరలతో సామాన్యులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారన్నారు. అన్ని సమస్యల పరిష్కారానికి మరోసారి టిడిపి అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు కావాలని తెలిపారు. ఎమ్మెల్యేగా బీవీ.జయ నాగేశ్వర రెడ్డికి, ఎంపీగా నాగరాజుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే బీవీ ఎమ్మెల్యేగా గెలిస్తేనే గ్రామాలు తాగునీరు, డ్రెయినేజీలు, రోడ్లు అన్ని అభివృద్ధి చేపడతారని తెలిపారు. మస్తాన్, బోయ వీరేష్, వడ్డీ గోపాల్, రెహ్మాన్, రఫీక్, వెంకటేష్, రామ్, నాగరాజు, నాగప్ప, శాంతి పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న జడ్పి మాజీ వైస్ ఛైర్మన్ పుష్పవతి

అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాల అమలు

ఎన్నికల ప్రచారంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ మహాకూటమి అధికారంలోకి వస్తే మహిళలందరూ ఉచితంగా బస్సు ప్రయాణం చేయవచ్చని, తెలుగుదేశం పార్టీ మహాకూటమి సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేయాలని టిడిపి, బిజెపి, జనసేన కూటమి నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డిలు అన్నారు. శుక్రవారం గోస్పాడు టిడిపి నాయకులు వీర సింహారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, సర్పంచ్ ప్రమీ లమ్మ, మాజీ ఎంపిటిసి ఉసేని, ఫరూక్ హుస్సేనే, బాలన్నల ఆధ్వర్యంలో గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి అధ్యక్షత గోస్పాడులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మహాకూటమిని గెలిపించాల న్నారు. శిల్పా కుటుంబ పాలనలో గోస్పాడు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే గోస్పాడులో నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. రోడ్లు, కాలువలు వేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందిస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. బీజేపీ, జనసేన, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎన్ఎండి ఫరూక్, బైరెడ్డి శబరి

పనిచేసే నాయకునికి ఓటు వేయండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

పనిచేసే నాయకులకు ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని క్రిష్ణగిరి, చెర్లో కొత్తూరు, జోలాపురం, మీరాపురం, యాగంటి పల్లె గ్రామాలలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, పోచా శివ రెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం ఎంతో చేశారన్నారు. మే 13న ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, నంద్యాల పార్లమెంటు అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మానసవీణ, కృష్ణగిరి సర్పంచ్ ఒంటెద్దు సుజాత, వైసిపి నాయకులు ఒంటెద్దు చిన్నపురెడ్డి, మాధవరెడ్డి, ఈశ్వర్ నాయక్, క్రిష్ణగిరి ఈడిగ రమణ జోలాపురం తిరుపాల్, పేరం చిన్న నరసింహుడు యాదవ్, పల్లె తిరుపతయ్య, యాగంటి దేవస్థానం చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, మీరాపురం మనోహర్ రెడ్డి ,యాగంటి పల్లె సర్పంచ్ బండి వరలక్ష్మి ,బండి బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

టిడిపిలోకి సుంకేశ్వరి గ్రామ కురువలు

ప్రజాశక్తి - మంత్రాలయం : మండలంలోని సుంకేశ్వరి గ్రామంలోని కురువ సామాజిక వర్గానికి చెందిన 35 కుటుంబాలు టిడిపిలో చేరాయి. శుక్రవారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మాధవరం గ్రామంలోని ఆయన స్వగృహంలో టిడిపి యువ నేత ఎన్.రామకృష్ణారెడ్డి సమక్షంలో వైసిపి నుంచి టిడిపిలో చేరారు. గ్రామానికి చెందిన కురువ కీటప్ప, చెవిటి మల్లయ్య, లింగప్ప, తాయప్ప గారి వినోద్, నర్సిరెడ్డి, ఒంటె రామాంజి, గోరువ నాగరాజు, అబ్బిలి దేవరానగప్ప, ఒంటె నాగిరెడ్డి, గోరువ బీరప్ప, అబ్బిలి రాజు, గడ్డ వీరేంద్ర, కుమ్మరి మునెప్ప, పోతుల వీరయ్య, పొగాకుల మల్లయ్య, తదితరులకు టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీసీలను చులకన చేసి మాట్లాడిన బాలనాగిరెడ్డి తమ బీసీల గురించి తెలిసేలా చేస్తామని హెచ్చరించారు. పెద్దకడబూరు కె.మల్లికార్జున, సుంకేశ్వరి కె.నాగిరెడ్డి, కె.నర్సప్ప, గడ్డ లింగప్ప, కె.అయ్యప్ప, దిన్నె బీరప్ప, యూనిట్ ఇన్‌ఛార్జీ బీరప్ప, అబ్బిలి బీరప్ప, కె.నరసింహ, కె.పెద్ద రాఘప్ప, కె.బీరప్ప, జనసేన నాయకులు నర్సారెడ్డి, నాగరాజు, రామాంజి పాల్గొన్నారు.

వైసిపిని ఓడించేందుకు జనం సిద్ధం

మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

వైసీపీని ఓడించేందుకు జనం సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని అవుకు మెట్ట, పింజరి పేట, జెండామాను ఏరియా, కొండపేట తదితర ప్రాంతాలలో ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా బీసీ జనార్దన్ రెడ్డి ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి కౌంటడౌన్ మొదలైందని, 15 రోజుల్లో వైసీపీ దురాగతాలకు అంతం పలికే సమయం ఆసన్నమైదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు బొబ్బల గోపాల్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణా నాయక్, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసిం బాబు, వార్డు మెంబర్లు లాయర్ నాగేంద్ర రెడ్డి, టిప్ టాప్ కలాం, రజాక్, టీడీపీ నాయకులు రాయలసీమ సలాం, ఎర్రబోలు పవన్ కుమార్, కొంగని పవన్ కుమార్ యాదవ్ , ఖాదర్ బాషా, సయ్యద్ హుస్సేన్, హమ్మద్ హుస్సేన్, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

రాజ్యాంగ రక్షణకు సిపిఎం గెలవాలి

- బిజెపి పల్లకి మోస్తున్న పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలి
- ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తున్న సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయిని అసెంబ్లీకి పంపాలి
- ఎన్నికల ప్రచారంలో సిపిఎం నాయకులు

ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - గడివేముల

రాజ్యాంగ రక్షణ, లౌకికవాదం బలపడాలంటే సిపిఎం పార్టీ అభ్యర్థులు గెలవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం నరసింహ నాయక్, సిపిఎం సీనియర్ నాయకుడు భాస్కర్ రెడ్డి, సిపిఎం నాయకులు పి. సుధాకర్, పక్కిరి సాహెబ్, రామకృష్ణ, బి, మద్దిలేటి కె రవీంద్ర నాథ్‌లు అన్నారు. శుక్రవారం పాణ్యం నియోజకవర్గం గడివేముల మండలంలోని మంచాలకట్ట, గని గ్రామాలలో సుత్తి కొడివేలు నక్షత్రం గుర్తుపై ఓటు వేసి, వేయించి సిపిఎం అభ్యర్థి డి. గౌస్ దేశాయ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల బిజెపి పాలనలో రాష్ట్రానికి హాని తప్ప మేలు జరగలేదన్నారు. ఐదేళ్ల టిడిపి, మరో ఐదు ఏళ్ళు వైసిపి పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. బిజెపి, టిడిపి, వైసిపి హయాంలో మోయలేని బారాలు అధిక ధరలతో ప్రజలు పీడించబడ్డారన్నారు. బిజెపి పల్లకి మోస్తున్న పార్టీలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తున్న సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయిని అసెంబ్లీకి పంపాలని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో మంచాలకట్ట, గని ప్రజలు పాల్గొన్నారు.

సిపిఎంను గెలిపించి పిన్నాపురం అభివృద్ధికి బాటలు వేసుకోవాలి

పాణ్యం : వైయస్సార్, టిడిపి అభ్యర్థులను ఓడించి సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్‌ని గెలిపించాలని పాణ్యం మండలంలోని పిన్నాపురం గ్రామంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ.రాజశేఖర్, సిఐటియు జిల్లా నాయకులు వై .ఎల్లయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి. సుబ్బరాయుడు, సిపిఎం జిల్లా నాయకులు వై. వెంకటేశ్వర్లు ఇంటింటి ప్రచారం చేశారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ప్రజలు నాయకులకు సమస్యలను వివరించారు. సోలార్ ప్రాజెక్టు వల్ల అనేక రకాలుగా నష్టపోతున్నామని వాపోయారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సిపిఎం గతంలో పిన్నాపురం రైతుల సమస్యలపై అనేక పోరాటాలు చేసిందని ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థిని గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజాసమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఓ. ప్రసాద్, ఎం.వీరన్న, చిన్న నరసింహుడు, రమణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

పాణ్యం : ఇంటింటి ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

లద్దగిరికే రోడ్డు వేయలేని వారు డోన్‌ను అభివృద్ధి చేస్తారా

- ఎన్నికల ప్రచారంలో మంత్రి బుగ్గన

ప్రజాశక్తి - బేతంచెర్ల

సొంత ఊరైన లద్దగిరికి కనీసం రోడ్డు వేయలేని మీరు డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారా అని టిడిపి డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డిని ఉద్దేశించి రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం బేతంచెర్ల మండలంలోని కొలుములపల్లి, ముధవరం, ముసలాయి చెరువు గ్రామాలలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొలుములపల్లి గ్రామంలో 50 కుటుంబాలు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం మంత్రి బుగ్గన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రకటించింది సూపర్ సిక్స్ పథకాలు కాదని అవన్నీ మోసపూరితమైన ఫిక్స్ పథకాలని ఎద్దేవ చేశారు. గతం చరిత్రలో మొత్తము టిడిపి ఇచ్చిన హామీలన్నీ బూటకమని ఆయన దుయబట్టారు, డోన్ నియోజకర్గ అభివృద్ధి ప్రతిపక్షాలకు కనిపించడం లేదన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను మంత్రి అభ్యర్థించారు.

మాట్లాడుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం : కోట్ల

ప్రజాశక్తి - బేతంచెర్ల

అభివృద్ధి చేయడం తెలుగుదేశం పార్టీకే సాధ్యమని టిడిపి డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి అన్నారు. మండలంలోని అంబాపురం గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మండల కన్వీనర్ ఉన్నము ఎల్ల నాగయ్య, మాది జెడ్పిటిసి సభ్యురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా కోట్ల అంబాపురం గ్రామంలోని సుంకుల పరమేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలోకి వెళ్లి పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకొని ప్రచారాన్ని కొనసాగించారు. అనంతరం గ్రామ ప్రజలు పూలమాలలతో సంబరాలు చేసుకుంటూ కోట్లకు ఘనస్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా కోట్ల మాట్లాడుతూ వేసిన రోడ్డులోని త్రవ్వించి, వాటి పైనే కొత్త రోడ్లు వేయడం అభివృద్ధి జరిగిందనడం ప్రజలు గమనిస్తున్నారని బుగ్గనను విమర్శించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి టిడిపిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరుమలేష్ చౌదరి, షేక్షావల్లి చౌదరి, రవీంద్ర నాయక్, మేకల నాగరాజు, మాజీ ఎంపీటీసీ జాకిరుల్ల బేగ్, మోహన్ గౌడ్, చంద్రశేఖర్ చౌదరి, కానాల అంజి, చంద్రశేఖర్, బి జ్ఞం నల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, భీమేశ్వర్ రెడ్డి, భీమారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి

టిడిపిలోకి చేరిన కార్పెంటర్ వర్కర్స్

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు కార్పెంటర్స్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మోతుల్లా ఆధ్వర్యంలో సభ్యులు దరగయ్య, మురళి, గోవింద, రమణ, అంకలయ్య, ముర్తుజా, నజీర్, ఖాదర్, షేక్ షా తదితరులతో పాటు ఆత్మకూరు పట్టణ వైసీపీ ఉప అధ్యక్షుడు రిటైర్డు వార్డెన్ సుబ్బయ్య ఆత్మకూరు పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే, శ్రీశైలం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి బుడ్డా రాజశేఖర్ రెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. స్థానిక కార్పెంటర్ వర్కర్స్ సంక్షేమానికి కృషి చేస్తానని, అలాగే వారి డిమాండ్ల సాధనకు పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లి రానున్న టిడిపి ప్రభుత్వం లో పరిష్కారం అయ్యేందుకు అన్నివిధాలా కృషి చేస్తానని ఈ సందర్భంగా బుడ్డా రాజశేఖర రెడ్డి కార్పెంటర్ అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు.

వైసిపిని వీడి టిడిపిలోకి చేరిక : ఆత్మకూరు మండలం ఎస్.ఎన్ తాండా గ్రామంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ శివమ్మ బాయి, ఉప సర్పంచ్ వరలక్ష్మి బాయి, వార్డు సభ్యురాలు శివమ్మ బాయి, గ్రామ వాలంటీర్ శశిరేఖ బాయి, మౌలాలి నాయక్, ఉపేంద్ర నాయక్, కిరణ్ నాయక్, మల్లికార్జున నాయక్, రవి నాయక్, చంద్ర పాల్, మంత్రు నాయక్ తదితరులు ఆత్మకూరులో బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి ఆయన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ సమక్షంలో పార్టీలో చేరిన కార్పెంటర్స్

ఆలూరులో పాగా వేసేదెవరు?

- ప్రచారంలో ముందున్న విరూపాక్షి - కార్యకర్తల బుజ్జగింపులో తలమునకలైన వీరభద్రగౌడ్

ప్రజాశక్తి- ఆలూరు

ఆలూరు నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి విరూపాక్షి ప్రచారం ముందుకు సాగుతున్నారు. టిడిపి అభ్యర్థి వీరభద్రగౌడ్ అందరిని కలుపుకు పోవడంలో లోపాలున్నాయని టిడిపి కార్యకర్తల ంటున్నారు. కాంగ్రెస్ పార్టీ పోటీలో ఉన్నప్పటికీ అంతప్రభావం చూపకపోవచ్చనే చర్చ నడు స్తోంది. మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం రాజీనామా చేసి టిడిపిలో చేరారు. అనుచరులుగా ఉన్న దేవనకొండ, ఆస్పరి, హోళగుంద, ఆలూరు మండలాల జడ్పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు విరూపాక్షి నాయకత్వంలో వైసిపి వెంటే ఉన్నారు. చిప్పగిరి వైసిపి అభ్యర్థి సొంతమండలం కావడంతో ఆయనకే అనుకూలంగా ఉంది. హాలహర్వి జడ్పిటిసి, మండల కన్వీనర్ మాత్రం టిడిపిలో చేరారు. టిడిపిలో చేరిన ఆ ఒకరిద్దరికి అంతప్రాధాన్యత ఇవ్వకపోవడంతో మనస్ఫూర్తిగా పని చేయడం లేదు. టిడిపి అధిష్ఠానం తమకు సముచిత స్థానం కల్పించలేదని ఆలూరు టిడిపి మాజీ ఇన్‌ఛార్జి వైకుంఠం మల్లికార్జున చౌదరి, మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజ, శశికళ కృష్ణ మోహన్, కోట్ల హరి చక్రపాణి రెడ్డి వైసిపిలో చేరడంతో టిడిపి అభ్యర్థి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఒక వైపు వైసిపి అభ్యర్థి విరుపాక్షి ప్రచారంలో దూసుకపోతుండగా వీరభద్ర గౌడ్ మాత్రం ప్రచారంలో ఊపు కనిపించడంలేదు. నామినేషన్ సందర్భంగా కనీవిని ఎరుగని తీరిలో వైసిపి అభ్యర్థి జనసమీకరణ చేశారు. టిడిపి అభ్యర్థి నామినేషన్‌కు అంతగా సమీకరణ చేయలేదని కార్యకర్తలు అనుకుంటున్నారు.

2014 ఎన్నికల్లో వీరభద్రగౌడ్ టిడిపి అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ఆయనకు అండగా తమ్ముడు కుమార్ గౌడ్ ఉండడంతో ఎంతో ఊపు కనిపించింది. కుమార్ గౌడ్ అకాల మరణంతో ఈ ఎన్నికల్లో ఆయన లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. కుమార్‌గౌడ్ కుటుంబసభ్యులు ఎక్కడ కనిపించకపోవడం గమనార్హం. అంతే గాకుండా నియోజకవర్గంలో గ్రామాలలో ఉన్న టిడిపి నాయకులను పట్టించుకోవడం లేదని అసంతృప్తితో వైసిపి లోకి వలసలు జోరందుకున్నాయి. నియోజకవర్గంలో బలమైన క్యాడర్ ఉన్నప్పటికీ వీరాభద్రగౌడ్ పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి వీరభద్ర గౌడ్‌కు అండగా ఉండాల్సిన జనసేన, బిజెపిలను పూర్తిగా కలుపుకోవడం లేదదే విమర్శలు ఉన్నాయి. జనసేన ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వేంకప్ప కూటమి అభ్యర్థి వీరభద్ర గౌడ్ ప్రచారంలో అక్కడక్కడ కనిపించినప్పటికీ బిజెపి ఇన్‌ఛార్జి వెంకట్రాముడు మాత్రం ఎక్కడో ఒకచోట కనిపించాడు. ప్రచారంలో మూడు పార్టీలు కలసి ప్రచారం చేసిన దాఖలాలు లేవు.

వీరాభద్రగౌడ్ తన సొంత సామాజిక తరగతి వీరశైవ లింగాయితిలను ఏకతాటిపై నడిపించుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. వీరశైవలింగాయిత నాయకులకు భరోసా ఇవ్వకపోవడంతో అసంతృప్తితో ఉన్నారని అనుకుంటున్నారు. ఆలూరులో చంద్రబాబు ప్రజాగళం సభ రోజున హత్తిబెలగల్ గ్రామంలో వీరశైవ లింగాయితి సామాజిక తరగతి చెందిన సుమారు 50 కుటుంబాలు వైసిపి అభ్యర్థి విరుపాక్షి సమక్షంలో కండువా వేసుకొని పార్టీలో చేరారు. ఆలూరు పట్టణానికి చెందిన వీరశైవ లింగాయితి యూత్ ప్రెసిడెంట్ వీరభద్రితో పాటు 20మంది యువకులు వైసిపిలో చేరారు. మండల కేంద్రమైన హోలగుందలో కూడా వీరశైవ లింగాయితి నాయకులు వైసిపిలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలోని టిడిపి సీనియర్ నాయకులు, పార్టి నాయకులు, సొంత సామాజిక తరగతి ప్రజలు పార్టీకి దూరమవుతున్న తరుణంలో టిడిపి బలోపేతానికి ఎటువంటి ఎత్తుగడ వేస్తారో వేచి చూడాలి.

విరుపాక్షి సమక్షంలో చేరిన వీరశైవ లింగాయితీ లు

బిసి మహిళను ఆదరించండి

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

ప్రజాశక్తి - నందవరం

ఎమ్మిగనూరు చరిత్రలోనే బీసీలపై నమ్మకంతో బీసీ మహిళలైన తనకు జగన్మోహన్‌రెడ్డి టికెట్ ఇచ్చారని, బీసీలందరూ తనను ఆదరించాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కోరారు. శుక్రవారం మండలంలోని ఇబ్రహీంపురం, కొట్టాల, నది కైరవాడి గ్రామాల్లో రోడ్ షో ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే ప్రతి ఒక్కరూ వైసిపికి ఓటు వేయాలని కోరారు. గ్రామాల్లోని ప్రతి సమస్యను తన దృష్టికి తీసుకొస్తే జగన్ దృష్టికి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామాల్లోని రోడ్లు, డ్రెయినేజీలు, తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వైసిపి సీనియర్ నాయకులు బుట్టా నీలకంఠప్ప, బసిరెడ్డి, శివారెడ్డి గౌడ్, విరుపాక్షి రెడ్డి, పేట శ్రీనివాస్ రెడ్డి, సర్పంచి నాగేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నాగరాజు, డీలర్ రాముడు, శంకరప్ప, ప్రకాష్ రెడ్డి, కోటేశ్వర, గాలెన్న పాల్గొన్నారు.

ఓటర్లకు అభివాదం చేస్తున్న బుట్టా రేణక

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు

- ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్ సాధ్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ. జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. శుక్రవారం 'మన ఊరు – మన బీవీ'లో భాగంగా పట్టణంలోని 24వ వార్డు నాగప్పకట్ట ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. టిడిపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబానికీ మేలు చేకూరుతుందని బీవీ తెలిపారు.

వైసిపిని వీడి టిడిపిలో చేరిన బనవాసి గ్రామస్తులు

మండలంలోని బనవాసి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరాయి. టిడిపి అభ్యర్థి డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

టిడిపిలో చేరుతున్న బనవాసి గ్రామస్తులు

నా భర్తకు ఒక్క అవకాశం ఇవ్వండి

- కాంగ్రెస్ అభ్యర్థి సతీమణి పద్మ

ప్రజాశక్తి - ఆదోని

ఎమ్మెల్యేగా తన భర్త రమేష్ యాదవ్‌కు ఒక్క అవకాశం ఇస్తే ఆదోనిని అభివృద్ధి చేస్తామని ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్ సతీమణి పద్మ రమేష్ యాదవ్ తెలిపారు. శుక్రవారం ఆదోనిలోని గోకర్ జెండా, ప్రశాంతనగర్ ప్రాంతంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కౌన్సిలర్‌గా ఉన్న తాను వార్డులో సిమెంట్ రోడ్లు, డ్రెయినేజీ ఏర్పాటు చేయించామని తెలిపారు. సొంత ఖర్చులతోనే సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వార్డు ప్రజలకు అండగా నిలిచామన్నారు. తన భర్త రమేష్ యాదవ్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో ప్రజలు వలస వెళ్లకుండా సాగు, తాగునీరు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణంలో రోడ్ల వెడల్పు, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం, మరో ఎస్–ఎస్ ట్యాంకు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆదోనిలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా పరిశ్రమలు నెలకొల్పేలా చూస్తామన్నారు. ఇండియా వేదిక అభ్యర్థి రమేష్ యాదవ్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. సుల్తానాపురం, పెసలపడ్డ గ్రామాల్లో సిపిఎం మండల కార్యదర్శి లింగన్న ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, సిపిఎం మండల నాయకులు తిక్కప్ప ఉన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న పద్మ రమేష్ యాదవ్

మీడియాతో మాట్లాడుతున్న శ్యాంసుందర్ లాల్

చంద్రబాబు విధానాలు నచ్చి టిడిపిలో చేరా

- ఇండిపెండెంట్ కౌన్సిలర్ ఖండే శ్యాంసుంధర్ లాల్

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

చంద్రబాబు విధానాలు నచ్చి తెలుగు దేశం పార్టీలో చేరానని నంద్యాల 12 వార్డు ఇండిపెండెంట్ కౌన్సిలర్ ఖండే శ్యాంసుంధర్ లాల్ పేర్కొన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఎన్ఎండి ఫరూక్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నంద్యాల పట్టణంలో 28వ తేదీ ఆదివారం బాలాజీ కాంప్లెక్స్ లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశాన న్నారు. గత 3 సంవత్సరాలుగా స్వతంత్ర కౌన్సిలర్గా ఉన్నానని, చంద్రబాబు నాయకత్వం ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమనీ, చంద్రబాబు విధానాలు నచ్చి తెలుగుదేశంపార్టీలో చేరినట్లు తెలిపారు. టీడీపీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పట్టణంలో ఉన్న ఆర్యవైశ్య సంఘం నాయకులు, ప్రజలు ఈ బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు ఆనంద్ గురూజీ, బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్త, నాగరాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో మాండ్ర శివానందరెడ్డి, జయ సూర్య

పట్టణ నాయకులు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణం 20వ వార్డు వైసిపి నాయకుడు బచ్చు శీను తదితరులు శుక్రవారం మాండ్ర శివానందరెడ్డి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జయసూర్య , పార్టీ పరిశీలకులు శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో క్లస్టర్ ఇంచార్జ్ జాకీర్ హుస్సేన్, యూనిట్ ఇంచార్జ్ పాణ్యం వేణుగోపాల్, జమీల్ ఆధ్వర్యంలో చంద్రశేఖర్, రవి, డెకరేషన్, భీముడు, కిట్టు, వీరయ్య చారి, రమేష్, గోపి తెలుగుదేశం పార్టీలో చేరారు.

ఐదో తరగతి ప్రవేశంలో మిగులు సీట్లకు కౌన్సిలింగ్

ప్రజాశక్తి - పగిడ్యాల

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశ మిగులు సీట్లకు ఈనెల 29న కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతు ందని లక్ష్మాపురం అంచ సమీపాన ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఐదవ తరగతి ప్రవేశ పరీక్షలు హాజరైన వారు వారి మార్కుల ఆధారంగా మిగులు సీట్లకు కౌన్సిలింగ్కు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 1:3 నిష్పత్తి ప్రకారం కౌన్సిలింగ్ పిలవడం జరుగు తుందన్నారు. కర్నూలు జిల్లా దినేదేవరపాడు బాలికల గురుకుల పాఠశాలలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు మెరిట్ కార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయండి

- వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురువి రెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలో శనివారం నిర్వహించే ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయండని పార్టీ నేతలకు వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండలంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శని వారం సాయంత్రం 3గంటలకు కల్వటాల గ్రామం, 4గంటలకు తిమ్మనాయుని పేట గ్రామం, 5గంటలకు నాగిసెట్టి పల్లి గ్రామం, 6గంటలకు "హనుమంతు గుండం గ్రామంలో ఎన్నికల ప్రచారం ఉంటుందన్నారు. మండల కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, సచివాలయం కన్వీనర్లు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

సంక్షేమం కావాలంటే వైసిపికి ఓటు వేయ్యండి

- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వైకాపాను భారీ మెజార్టీతో గెలిపించాలని శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యుడు శిల్పా చక్రపాణి రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం ఆయన మండలంలోని నారాయణపురం, చిన్నదేవలాపురం, సంత జుటూరు పెద్దదేవలాపురం, భోజనం, పరమటూరు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ రాజ్యం మళ్లీ రావాలంటే ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి శశికళ రెడ్డి, ఎంపీపీ చిన్న సంజీవరెడ్డి, కన్వీనర్ బారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు చిన్న మద్దిలేటి, శాఖమూరి సుబ్బారెడ్డి, సర్పంచులు ఎండురి సరిత మధుసూదన్ చౌదరి గ్రామానికి చెందిన వైకాపా

సంత జుటూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

నాయకులు కొంగీస శివశంకర్ డి మౌలాలి, భూమ రఘునాథరెడ్డి పెద్దోలాపురం గ్రామానికి చెందిన డి బాబు పురం శివలింగం భోజనం సర్పంచ్ బారెడ్డి భాస్కర్ రెడ్డి సర్పంచ్ రేగడి జగన్మోహన్ రెడ్డి వైకాపా నాయకులు మాజీ ఎంపీపీ వెంకట్రాంరెడ్డి వైకాపా నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి

ప్రజాశక్తి - ఆత్మకూరు : వైయస్సార్సీపి శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి సతీమణి శుక్రవారం నాడు ఎన్నికల ప్రచారంలో ముమ్మరంగా పాల్గొ న్నారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మహిళా నాయకురాలు కలిసి రాగ ఆమె పటంలోని పలు వీధుల్లో తన భర్త శిల్పా చక్రపాణి రెడ్డిని మరోసారి ఓటర్లు గెలిపించాలని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ ఆప్షన్స్ సభ్యులు ఎంఎ రషీద్, కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

తండ్రి శిల్పా గెలుపు కోసం శ్వేతా రెడ్డి ప్రచారం :

ప్రజాశక్తి - వెలుగోడు : తండ్రి శిల్పా చక్రపాణి రెడ్డి గెలుపు కోసం కూతురు శిల్పా శ్వేతా రెడ్డి శుక్రవారం నాడు వెలుగోడు పట్టణ అమ్మవారి శాల, చెన్నకేశవ స్వామి ఆలయం, జండా పేటలో ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు. నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేయాలంటే మరోసారి శిల్పా చక్రపాణి రెడ్డికి అవకాశం ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో రాఘవ రెడ్డి గుండ్రెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, సర్పంచ్ వేల్పుల జైపాల్, నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - పాములపాడు

మండలంలోని ఆయా గ్రామాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సరస్వతి సూచించారు. శుక్రవారం ఎంపీపీ సరోజినీ వర్ధినయ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అత్యవసర

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సరస్వతి

సమస్యలు తాగునీరు, ఎలక్ట్రిసిటీ, ఉపాధి హామీపై సంబంధిత అధికారులతో మాట్లాడించారు. ఆర్డబ్ల్యూస్ జేఈ అనిల్ చంద్ర మాట్లాడుతూ గ్రామాలలో ఒక మనిషికి 15 లీటర్ల చొప్పున నీరు ఇవ్వవలసి ఉందని అంతకు తక్కువ అందించినట్లయితే ట్యాంకర్ల ద్వారా నీళ్లు అందించే ందుకు ఉందన్నారు. మండలంలో ఎక్కడ ఆ పరిస్థితి లేదన్నారు. మిట్ట కందల గ్రామంలో నీటి సమస్య ఉందని సర్పంచ్ చింతల నారాయణ ఎంపీడీవోకు తెలియపరిచారు. ఈ విషయంపై గ్రామంలో పరిశీలించి తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. ఏపీవో విమలమ్మ మాట్లాడుతూ మండలంలో 7200 మంది ఉపాధి పనులకు వెళుతున్నట్లు తెలిపారు. పాములపాడు మండలంలో అత్యధికంగా పనులు కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం ఎంపీడీవో సరస్వతి మాట్లాడుతూ తాగునీటి సమస్య ఎక్కడ ఉన్న తక్షణమే తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటరమణ, ఈవోఆర్డి శ్రీనివాస్ నాయుడు, ఎంఈఓ బాలాజీ నాయక్, ఏపిఎం అనురాధ, పశువైద్యాధికారి అనిల్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

పచారం చేస్తున్న కాటసాని చంద్రశేఖర్ రెడ్డి

రామవరంలో ప్రజాగళం

ప్రజాశక్తి - అవుకు

అవుకు మండలంలోని రామవరం గ్రామంలో ప్రజా గళం కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాటసాని చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. మారుమూల గ్రామాల సైతం అభివద్ధి చెందాలంటే ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అందువలన ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించి పట్టం కట్టాలి అని అన్నారు. ప్రజా గళం కార్యక్రమంలో భాగంగా రామవరం గ్రామంలో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలంటే కేవలం ఒక్క చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని అందువలన బీసీ జనార్దన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వంగల పరమేశ్వర్ రెడ్డి,కాట్రెడ్డి మల్లికార్జునెడ్డి,టిడిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలు ఉదయమే పనులకు వెళ్లాలి : ఎపిఒ

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధి కూలీలు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఉదయంనే వెళ్లి ఎండ వచ్చేలోపు ఇంటికి రావాలని ఏపీవో రేష్మ తెలిపారు. శుక్రవారం మండలంలోని దుద్యాల గ్రామం సమీపంలో జరుగుతున్న ఎన్ఆర్ఈజీఎస్ కూలీలతో రోజ్ గార్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉండడంతో గ్రామాల్లో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి కూలీలను ఉదయమే తీసుకెళ్లి ఎండ వచ్చేలోపు ఇంటికి పంపించాలి అన్నారు. పనులు చేస్తున్న ప్రదేశాల్లో చెట్లు నీడ లేకుండా ఎక్కువ ఎండగా ఉన్న ప్రదేశాల్లో ప్రత్యేక టెంట్లు ఏర్పాటు చేయాలి అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొలతలు

కూలీలతో మాట్లాడుతున్న ఏపీవో

పక్కాగా చేస్తేనే రోజువారి కనీస వేతనం రూ.272 వర్తిస్తుందన్నారు. అదేవిధంగా రోజ్ గార్ దివాస్ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి ఏఏ పనులు అవసరము, ఎంతమేరకు అవసరం, వచ్చేవారంలో ఎంతమందికి పనికల్పించ బోతున్నామన్నారు. ఎన్ని కొత్తపనులు గుర్తించాము అన్న విషయాలపై కూలీలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎంత కొలతలు పనిచేస్తే ఎంత వేతనం వర్తిస్తుంది, ఎన్నిగంటలు పనిచేయాలి అన్న విషయాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం ప్రభుత్వం 3800 మందికి రోజు పనికల్పించాలని టార్గెట్ ఇచ్చిందని కాగా వేసవి ఎండ తీవ్రత వల్ల 3298 మంది పనులు హాజరు అవుతున్నారన్నారు. గ్రామంలోని అందరికి పనికల్పిస్తామన్నారు.

కొత్తపల్లిలో శిల్పారెడ్డి ప్రచారం

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సోదరి శిల్పారెడ్డి నంద్యాల మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైసీపీకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్ధించారు. కొత్తపల్లి గ్రామ వైసిపి నాయకులు నరేంద్ర కుమార్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, బాల వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, శివారెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటలక్ష్మి రెడ్డి ,మహేష్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, లక్ష్మారెడ్డి, రామిరెడ్డి, మరియు వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వెలుగోడులో టిడిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి వెలుగోడు : వెలుగోడు పట్టణంలో ద్వారక నగర్ నందు బాబు సూపర్ సిక్స్ పథకాలని వివరిస్తూ , శ్రీశైలం నియోజకవర్గం అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించమని కోరుతూ పాల శంకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఇంతియాజ్, షేక్ హుస్సేన్ సాహెబ్, కేశవ గౌడ్, చమన్,శ్రీను,సుంకన్న, అనిల్, ప్రసాద్, కరిమల్ల, చంద్ర శంకర్ రెడ్డి, అనంత బాబు, జన సైనికులు షాలు బాష , సుకన్య, శ్రీనివాసులు, అశోక్, షాహిద్, కలాం ప్రచారం నిర్వహించారు.

రాష్ట్రంలో టిడిపి కూటమిదే అధికారం

- బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాబోతోందని,చంద్రబాబునాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి ఎన్నికల కార్యాలయంలో టీడీపీ క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు భాస్కర్ ఆధ్వర్యంలో టీడీపీ ఆరు గ్యారెంటి పథకాల పోస్టర్లు బైరెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు కొందరు యదేచ్ఛగా ప్రకృతి సంపదను దోచేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు సిఎంగా, నరేంద్రమోడీ ప్రధానమంత్రి గా కాబోతున్నారని వీరిద్దరి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతాయని అన్నారు. టీడీపీ ఏడు అసెంబ్లీ అభ్యర్థులను, ఎంపీగా శబరిని భారీ మెజారిటీతో గెలిపించాలని బైరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ క్రిస్టియన్ సెల్ జిల్లా నాయకులు ప్రసాద్ రావు, అన్నపురెడ్డి రాజేష్, పాల్ రాజు, నరసింహులు, అనిల్ కుమార్, బాలజోజి, లాయర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ సోదరులతో బైరెడ్డి రాజశేఖరరెడ్డి

పోలింగ్ రోజు కార్మికులకు సెలవు

ప్రజాశక్తి - బనగానపల్లె :సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ను పురస్కరించుకుని దుకా ణాలు , సంస్థలు పని చేసే ఉద్యోగులకు, కార్మికులకు మే 13వ తేదీన జీతంతో కూడిన సెలవు దినంగా కార్మికశాఖ ఉత్తర్వులు జారీ చేసిందని కార్మిక శాఖ బనగానపల్లె సహాయ అధికారి బి. శోభా రాణి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయా రాష్ట్రాల్లో తమ ఓటు హక్కును కార్మికులు వినియో గించుకునేందుకు ప్రభుత్వం ఈ సౌలభ్యం కల్పించిందని తెలిపారు. వ్యాపారం, వాణిజ్యం , పరిశ్రమలు, ఇతర సంస్థలో ఉద్యోగం చేస్తున్న ప్రతి కార్మికుడికి వారి యజమానులు విధిగా ఓటు వేసేందుకు సెలవు ఇవ్వాల్సిందిగా తెలిపారు.

5 నామినేషన్ల తిరస్కరణ

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిరంజీవి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

నామినేషన్ల పరిశీలనలో 5 తిరస్కరణకు గురైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిరంజీవి తెలిపారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బైరెడ్డి నిత్యా దేవి (టిడిపి), కెఆర్.మురహర రెడ్డి (బిజెపి), హద్రి బంగారప్ప (బహుజన సమాజ్ పార్టీ) క్రాంతి నాయడు బోయ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్), బుట్టా శివ నీలకంఠ (వైసిపి) నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు తెలిపారు. ఎం.ఖాసీం వలీ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్), బీవీ.జయ నాగేశ్వర రెడ్డి (టిడిపి), బుట్టా రేణుక (వైసిపి), కె.రాఘవేంద్ర (బహుజన సమాజ్ పార్టీ), నాగార్జున రెడ్డి (జాతీయ జనసేన పార్టీ), గువ్వల నారాయణ (ఇండిపెండెంట్), పి.విజయ లక్ష్మీ (ఇండిపెండెంట్), మిట్టే రాజశేఖర్ (ఇండిపెండెంట్), జగన్నాథ్ ఈరన్న (ఇండిపెండెంట్), గొల్ల ఈరన్న (ఇండిపెండెంట్) పోటీలో ఉంటారని చెప్పారు. నామినేషన్ల ఉపసంహరణకు 29న మధ్యాహ్నం 3 గంటల సమయం ఉందని తెలిపారు.

మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిరంజీవి

రెండు నామినేషన్ల తిరస్కరణ

మంత్రాలయం : అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్లు పరిశీలించగా రెండు నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.మురళీ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అభ్యర్థుల నామినేషన్లను పరిశీలించామని చెప్పారు. మొత్తం 12 మంది 17 నామినేషన్లు దాఖలు చేసినట్లు చెప్పారు. అందులో వైసిపి నుంచి వై.సీతారామిరెడ్డి దాఖలు చేసిన నామినేషన్, స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన గుడిసె పెద్ద రామాంజనేయులుకు చెందినవిగా పేర్కొన్నారు. ప్రస్తుతం 10 మంది నామినేషన్లు ఉన్నట్లు తెలిపారు. 27, 28, 29న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని, 29న ఎన్నికల పోటీల్లో వారి పేర్లు వెల్లడిస్తామని చెప్పారు. వైసిపి అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి తరఫున వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, న్యాయవాది గురురాజ రావు, టిడిపి అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి, ఆయన సతీమణి యశోదమ్మ, వారి న్యాయవాది బి.వీరేష్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళీ కృష్ణ దొర, ఎఇఆర్ఒలు శ్రీధర్ మూర్తి, మురళీ పాల్గొన్నారు.

మంత్రాలయంలో నామినేషన్లను పరిశీలిస్తున్న అధికారులు

రెండు నామినేషన్ల తిరస్కరణ

ఆలూరు : నియోజకవర్గంలో నామినేషన్ల పరిశీలనలో రెండు తిరస్కరణకు గురైనట్లు ఆర్ఒ రాము నాయక్ తెలిపారు. శుక్రవారం ఆలూరు తహశీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి రాము నాయక్ సమక్షంలో అసెంబ్లీ అభ్యర్థుల ఆధ్వర్యంలో నామినేషన్ పత్రాలను పరిశీలించారు. ఈ నెల 18 నుంచి 25 వరకు 15 మంది అభ్యర్థులు 25 నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు తెలిపారు. ఇందులో బి.గిరి మల్లేష్ గౌడ్, బుసినే రామాంజనమ్మ నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు చెప్పారు. మిగిలిన 13 మంది అభ్యర్థుల్లో ఎవరైనా ఈనెల 29న ఉపసంహరణ చేసుకోవచ్చన్నారు.

ఆలూరులో నామినేషన్లను పరిశీలిస్తున్న అధికారులు

పార్టీలోకి ఆహ్వానిస్తున్న బుట్టా రేణుక

జగన్‌తోనే అభివృద్ధి

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

- వైసిపిలోకి 100 మంది చేరిక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని వైసిపి అభ్యర్థి బుట్టా రేణుక తెలిపారు. శుక్రవారం వైసిపి కార్యాలయంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక సమక్షంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, 5వ వార్డు కౌన్సిలర్ అమానుల్లా ఆధ్వర్యంలో మహాత్మ వారి అనుచరులు రవి, వీరేష్, చాంద్ బాష, షేక్షావలీ, ఖాసీంబాష, మునీశ్వర్, చంద్ర, సైఫ్, హరి, సురేంద్ర గౌడ్, దేవేంద్ర, రంగ, సుమారు 100 మందితో కలిసి వైసిపిలో చేరారు. వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ పథకాలకు, బుట్టా రేణుక నాయకత్వానికి ఆకర్షితులమై వైసిపిలో చేరుతున్నట్లు వారు తెలిపారు.

నిబంధనలకు విరుద్ధంగా హుండీ లెక్కింపు

- హుండీ ఆదాయం ఎంత..?

- చూపింది రూ.9.31 లక్షలు మాత్రమే

ప్రజాశక్తి - హోళగుంద

నిబంధనలకు విరుద్ధంగా ఎల్లార్తి షేక్షావలీ, షాషావలి దర్గా హుండీ లెక్కింపు చేపట్టారని మండల ప్రజలు, భక్తులు పేర్కొంటున్నారు. హుండీ ఆదాయం రూ.18 లక్షలకు పైగా వస్తే, రూ.9.31 లక్షలు మాత్రమే చూపించారని విమర్శిస్తున్నారు. హుండీ లెక్కింపు జరగాలంటే మీడియాకు సమాచారం అందించాలి. మీడియా సమక్షంలో, సిసి కెమెరా పర్యవేక్షణలో, రెవెన్యూ శాఖ నుంచి ఒకరు, లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా పోలీసులు కచ్చితంగా ఉండేలా చూసుకోవాలని నిబంధనలు ఉన్నాయి. తూతూమంత్రంగా సమాచారం అందించి, ప్రతిసారీ హుండీ లెక్కింపు చేపడుతున్నారని పేర్కొంటున్నారు.

హుండీ లెక్కింపులో తారుమారు ఇలా...

హుండీ లెక్కింపులో అక్కడున్న సిబ్బందితో ముందుగానే అధికారులు మాటామంతి జరిపి నోట్ల కట్టల్లో ఉండాల్సిన దానికంటే ఎక్కువ ఉండేలా చూసుకుంటారని సమాచారం. రూ.500 నోట్లు 200 ఉంటే రూ.లక్ష అవుతుంది. కానీ 250 రూ.500 నోట్లను కట్టల్లో ముందుగానే పెట్టి దానిని రూ.లక్షగా చూపిస్తారని గ్రామస్తులు, భక్తులు విమర్శిస్తున్నారు. గురువారం రాత్రి 11 గంటల వరకు జరిగిన హుండీ లెక్కింపులో సిసి కెమెరా లేకపోవడం, కేవలం వీడియోలో చిత్రీకరించామని అధికారులు చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొంటున్నారు. కలెక్టర్ స్పందించి ఎల్లార్తి దర్గాపై పూర్తి విచారణ చేపట్టి అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నారు.

అధికార మార్పిడితోనే అభివృద్ధి

- రాఘవేంద్ర రెడ్డికి ఓటేయాలని టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - పెద్దకడబూరు

అధికార మార్పిడితోనే అభివృద్ధి సాధ్యమని టిడిపి నాయకులు తెలిపారు. శుక్రవారం మండలంలోని జాలవాడి గ్రామంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డికి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. టిడిపి నాయకులు మాధవరం రామకృష్ణా రెడ్డి, బసలదొడ్డి ఈరన్న మాట్లాడారు. ప్రతి ఇంటికీ వెళ్లి టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారం కావాలంటే నియోజకవర్గంలో అధికార మార్పిడి కచ్చితంగా జరగాలని తెలిపారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డిని ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. టిడిపి నాయకులు ముక్కన్న, యంకన్న, కంబగిరి, భీమన్న, కమ్మలదిన్నె నాగేంద్ర పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

టిడిపిలోకి చేరికలు

ప్రజాశక్తి - దేవనకొండ

దేవనకొండ మండలం పాలకుర్తి గ్రామానికి చెందిన 15 వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరాయి. టిడిపి చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిడిపి మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం టిడిపిలో చేరారు. చెల్లెల చెలిమల సర్పంచి చిన్న రామప్ప, టిడిపి నాయకులు మల్లికార్జున రెడ్డి, పాలకుర్తి కృష్ణయ్య, చిన్న లక్ష్మన్న, బండ్ల రాజశేఖర్ పాల్గొన్నారు.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న టిడిపి మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్

జగన్‌తోనే బ్రాహ్మణుల అభివృద్ధి

- బ్రాహ్మణ సంఘం నాయకులు

మాట్లాడుతున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే బ్రాహ్మణుల అభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ దేవదాయ, ధర్మాదాయ శాఖ సలహాదారు శ్రీజ్వాలాపురం శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం స్థానిక వైసిపి కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వెల్లాల మధుసూదనశర్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ పేరి కామేశ్వరరావు, కార్పొరేషన్ డైరెక్టర్ మంగళంపల్లి అంజిబాబు మాట్లాడారు. రాష్ట్రంలో బ్రాహ్మణులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలంటే జగన్‌తోనే సాధ్యమని తెలిపారు. 2014 ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే రూ.500 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి, కేవలం రూ.135 కోట్లు మాత్రమే ఇచ్చి బ్రాహ్మణులను మోసం చేశారని విమర్శించారు. 2019 ఎన్నికల్లో నలుగురు బ్రాహ్మణులకు ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశం జగన్మోహన్ రెడ్డి కల్పించారని తెలిపారు. ఆదోని బ్రాహ్మణులందరూ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సాయిప్రసాద్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. బ్రాహ్మణ నాయకులు నఖాతే శ్యాం, హరివాణం రాఘవేంద్రాచారి, గరుడాద్రి దత్తాత్రేయ శర్మ, దేశాయ్ గిరి, నఖాతే శ్రీధర్, కె.మధుసూదనరావు, గాడిచర్ల బాలాజీ, పవన్ కుమార్, విక్రమ సింహా పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి పెద్దపీట

- వైసిపి ఇన్‌ఛార్జీ జయ మనోజ్ రెడ్డి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రాష్ట్రంలో వైసిపి హయాంలో విద్య, వైద్యానికి పెద్దపీట వేసినట్లు వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ జయ మనోజ్ రెడ్డి, హిరణ్మయి రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపికి ఓటు వేసి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా, సాయి ప్రసాద్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

ప్రచారం నిర్వహిస్తున్న జయ మనోజ్ రెడ్డి

బాబుకు రుణపడి ఉంటాను

- టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

గత రెండు దశాబ్దాలుగా తన సేవలను గుర్తించి టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రకటించినందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకు రుణపడి ఉంటానని గుడిసె ఆది కృష్ణమ్మ తెలిపారు. శుక్రవారం ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి ప్రచారంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో పూలమాల, శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పార్టీ తన సేవలను గుర్తించి 2014, 2019 మధ్యన రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్‌గా అధిష్టానం పదవులు కట్టబెట్టిందన్నారు. నేడు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు అప్పగించినందుకు సంతోషం గా ఉందని తెలిపారు. ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడతానని చెప్పారు. సహకరించిన నారా లోకేష్, డాక్టర్ గురు రాజా, జోనల్ ఫైవ్ కోఆర్డినేటర్ బీద రవిచంద్ర, కర్నూలు జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బిటి.నాయుడు, టిడిపి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి రాష్ట్ర కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, జనసేన ఆదోని ఇన్‌ఛార్జీ మల్లప్ప పాల్గొన్నారు.

కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న గుడిసె ఆది కృష్ణమ్మ

ఫ్యాక్టరీలను రాష్ట్రం నుంచి తరిమేసిన ఘనత వైసిపిదే

-కర్నూలు టిడిపి అభ్యర్థి టిజి. భరత్
-కర్నూలుకు చేరుకున్న నిరుద్యోగ చైతన్య యాత్ర

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

పారిశ్రామికవేత్తలను తరిమేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని కర్నూలు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి టిజి. భరత్ అన్నారు. అనంతపురం నుంచి శ్రీకాకుళం వరకు నిరుద్యోగ యువత చేపట్టిన యాత్ర శుక్రవారం కర్నూలుకు చేరుకుంది. యువకులు నగరంలోని గుమ్మజ్ ప్రాంతంలో టిజి. భరత్‌ను కలిసి మద్దతు తెలిపారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని కోరారు. కర్నూలు నగరంలోని నిరుద్యోగ చైతన్య యాత్ర కరపత్రాలను యువకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం టిజి.భరత్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో చెప్పుకోదగ్గ ఒక్క పరిశ్రమ కూడా రాష్ట్రానికి రాలేదన్నారు. పరిశ్రమలు పెట్టేందుకు ముందుకు వస్తున్న పారిశ్రామికవేత్తలకు సరైన ప్రోత్సాహం అందించలేదని మండిపడ్డారు. వేలాది మందికి ఉపాధి కల్పించిన అమరరాజా కంపెనీని రాష్ట్రం నుంచి తరిమేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగం ఎక్కువైందన్నారు. ప్రతీ యేటా జాబ్ క్యాలెండర్ అని చెప్పిన ముఖ్యమంత్రి ఉద్యోగాల ఊసే ఎత్తడం లేదన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఏపిలో పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తారని అన్నారు. సంపద ఎలా సృష్టించాలో చంద్రబాబుకు బాగా తెలుసని అన్నారు. ఆయన ముందు చూపు వల్లే నేడు హైదరాబాద్ ప్రపంచపటంలో నిలిచిపోయిందని తెలిపారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకువస్తానని అన్నారు. పారిశ్రామికవేత్తగా తనకు ఉన్న అనుభవంతో కంపెనీలు తీసుకువచ్చి వేలాది మందికి ఉపాధి కల్పించేలా కష్టి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికైనా యువత గ్రహించి మూకుమ్మడిగా టిడిపికి ఓటు వేసి గెలిపించాలని భరత్ కోరారు.

నిరుద్యోగ చైతన్య యాత్ర బృందంలో టిజి.భరత్

కర్నూలులో ఇంటింటి ప్రచారంలో ఎంఎండి ఇంతియాజ్

అభివృద్ధి చేస్తా ఆదరించండి: ఇంతియాజ్

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

తనను ఆదరిస్తే నగరాన్ని అభివృద్ధి చేసి చూపుతానని కర్నూలు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎం డి.ఇంతియాజ్ అన్నారు.'ఇంటింటికి ఇంతియాజ్' కార్యక్రమంలో భాగంగా ఆయన శుక్రవారం కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్ రెడ్డితో కలిసి నగరంలోని 51వ వార్డు గౌలిగేరిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంతియాజ్ మాట్లాడుతూ యువతీ యువకులు ఉన్నత విద్యా అభ్యసించడానికి జగనన్న అందించిన విద్యా దీవెన, వసతి దీవెన, ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాలు మీకు ఎంతో తోడ్పడ్డాయని, ఈ పథకాలు ఇలాగే కొనసాగాలంటే జగనన్నకి మళ్లీ ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. అంతకుముందు 49వ వార్డులో ఆయన ఇంటింటికి ఇంతియాజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కర్నూలు వైసిపి కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సి.బెళగల్ మండలంలో ప్రచారంలో మురళీకృష్ణ

కోడుమూరు అభివృద్ధికి ప్రణాళిక

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళీకృష్ణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కోడుమూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళిక రూపొందించామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి ఇ.మురళీకృష్ణ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం కోడుమూరు, సి బెలగల్ ప్రాంతంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన తనను గెలిపిస్తే కోడుమూరులో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. వైసిపి, టిడిపి అభ్యర్థుల మాటలు నమ్మి మోసపోకుండా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మురళీకృష్ణకు ఘనంగా పూలమాలతో స్వాగతం పలికారు. సిపిఎం నాయకులు గఫూర్‌మియా సిపిఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

డిసిసి అధ్యక్షులు బాబురావు

జిల్లాలో ఇండియా వేదిక తరపున పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె.బాబురావు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా పిజి రాంపుల్లయ్యయాదవ్, కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా షేక్ జిలాని బాష, కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ, మంత్రాలయం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పిఎస్ మురళీకృష్ణరాజు బరిలో నిలిచారన్నారు. ఎమ్మిగనూరు కాంగ్రెస్ అభ్యర్థిగా ఎం.కాశీంవలి, ఆదోని కాంగ్రెస్ అభ్యర్థిగా జి.రమేష్ యాదవ్, ఆలూరు కాంగ్రెస్ అభ్యర్థిగా ఎ.నవీన్ కిషోర్, పత్తికొండ నియోజకవర్గం ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థి సిపిఐ అభ్యర్థి రామచంద్రయ్య, అభ్యర్థులకు మద్దతు పలకాలని పేర్కొన్నారు. ఈ అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ బీఫారాలను అందజేసిందన్నారు.

గూడూరు మండలం ఆర్.ఖానాపురం ప్రచారంలో డాక్టర్ సతీష్, ఇర నాయకులు

కోడుమూరును అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తాం

ప్రచారంలో డాక్టర్ సతీష్

ప్రజాశక్తి-గూడూరు

వైఎస్.జగనన్న సహ కారంతో కోడు మూరు నియోజక వర్గ వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఓట్లు వేసి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపుసతీష్, కుడా ఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ప్రజలకు కోరారు. గూడూరు మండలం మండలం ఆర్‌ఖానా పురం గ్రామంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించిన కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్‌కు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. వారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వమని అన్నారు. జగనన్న అందించిన పథకాలు ఏరాష్ట్రంలో కూడా లేవని అన్నారు.. అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందారని అన్నానరు. కుల,మత,వర్గ భేదాలు లేకుండా అందరికీ సంక్షేమ ఫలాలు అందించటంలో సఫలమై నేడు ఓట్లు అడగ ్డానికి వచ్చామని అన్నారు. జగనన్న సహకారంతో కోడుమూరు నియోజకవర్గ వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

- టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కోడు మూరు నియోజక వర్గంలో మౌలిక సదు పాయాల కల్పనకు ప్రాధాన్యత నిస్తామని నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి అన్నారు. శుక్రవారం కర్నూలు మండలం, మునగాల పాడు గ్రామంలో కోడుమూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు డి.విష్ణు వర్ధన్‌రెడ్డి ఆదేశానుసారం ఇంటింటి ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విష్ణుసేన అధ్వర్యంలో చేపట్టిన పలు సేవ కార్యక్రమాలు ప్రజలకి వివరించిన నంతరం చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామంలోని ప్రతి సమస్యను తీర్చి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ఆదర్శంగా నిలిచేలా కృషి చేస్తానని అన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమకున్న రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని ఓటర్లను ప్రార్థించారు. సుంకన్న ఐయ్యన్న, కుమార్, మహేష్ గౌడ్, ఎర్ర పకీరన్న, నారాయణ గౌడ్, శివరాం గౌడ్, బాబు, వెంకటేష్, ముత్తయ్య, నాగరాజు, రంగస్వామి, సూర్యనారాయణ గౌడ్ జనసేన కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ రాంబాబు మండల, గ్రామ, బూత్ స్థాయి కార్యకర్తలు, టిడిపి, జనసేన అభిమానులు, విష్ణుసేన నాయకులు పాల్గొన్నారు.

మునగాలపాడు గ్రామంలో ప్రచారం చేస్తున్న బొగ్గుల దస్తగిరి

బిసి ఆధ్వర్యంలో టిడిపిలోకి భారీ వలసలు

టిడిపిలో చేరిక వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఓబుల్ రెడ్డిగారి బాలిరెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొలిమిగుండ్ల మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఓబుల్ రెడ్డి గారి బాలి రెడ్డి ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులు అనుచరులు వైసిపిని వీడి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. శుక్రవారం వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఓబుల్ రెడ్డి గారి బాలి రెడ్డి ఆధ్వర్యంలో అయన కుమారులు ఓబుల్ రెడ్డి గారి శివప్రసాద్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, చిన్న పుల్లారెడ్డి, ఇటిక్యాల సర్పంచ్ భర్త కర్ణ, సూరపరెడ్డి లక్ష్మిరెడ్డి తదితర కుటుంబాలు, కీలక నాయకులు, కార్యకర్తలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వారికి బిసి జనార్దన్ రెడ్డి టిడిపి కండువా కప్పి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన నాయకులకు, కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని అన్నారు. బాలిరెడ్డి మాట్లాడుతూ కాటసాని రామిరెడ్డి ఎమ్మెల్యే కావాడానికి అహర్నిశలు కృషి చేసినా దారుణంగా అవమానపరిచి కేసులు పెట్టించిన నమ్మక ద్రోహి అని తెలిపారు. బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది ఒక్క బిసి జనార్దన్ రెడ్డి తోనే సాధ్యమని టిడిపిలో చేరినట్లు తెలిపారు. బిసి మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుందామని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ఏ కష్టం వచ్చిన అండగా ఉంటామని, ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం గౌరవం కల్పిస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిసి కాలనీనుంచి : బనగానలపల్లె బిసి కాలనీకి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు బిసి జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో హుస్సేనాపురం జహంగీర్ ఆధ్వర్యంలో బిసి కాలనీకి చెందిన గడ్డం హుస్సేన్ బాష, గడ్డం ఇదురుస్‌వలి, గడ్డం మహబూబ్ షరీఫ్, గడ్డం మదార్, షేక్ ఫక్రుద్దీన్, రమణ, షేక్ చాంద్ బాషా, షేక్ జాఫర్ హుస్సేన్, షేక్ సలీం, రమేష్ తదితర కుటుంబాలు బిసి జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వీరికి బిసి జనార్దన్ రెడ్డి టిడిపి కండువా కప్పి ఆహ్వానించారు.

కొలిమిగుండ్ల వైసిపి నాయకులు టిడిపిలో చేరిక: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొలిమిగుండ్ల మండల కేంద్రానికి చెందిన కదిరి చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణ ప్రసాద్ రెడ్డి, రామాంజనేయరెడ్డి, శ్రీకాంత్, పేరం హనుమంత్ రెడ్డి, అశోక్ తదితర 10 కుటుంబాలు టిడిపి అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపి కండువా కప్పుకున్నారు. టిడిపిలో చేరినవారు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబును బనగానపల్లె ఎమ్మెల్యేగా బిసి జనార్దన్‌రెడ్డిని గెలిపించుకోవడమే తమ ధ్యేయమని తెలిపారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ 6 పథకాలతోనే నిజమైన సంక్షేమం ఆంధ్రప్రదేశ్‌కు వస్తుందని తెలిపారు. బిసిజనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అందరం కలిసి 20 రోజులు కష్టపడి టిడిపిని గెలిపించుకుందామన్నారు.

టిడిపిలో చేరుతున్న వైసిపి రాష్ట్ర జాయింట్ కార్యదర్శి బాలిరెడ్డి అతని అనుచరులు

బిసి సమక్షంలో టిడిపిలో చేరుతున్న వైసిపి నాయకులు కార్యకర్తలు